ESHAGNA
ఛానల్‌కి సంబంధించిన Pvt Ltd ( Broadcasting ), MSME , Trademark , Food License (Fssai) , ISI License , RNI , Trust (12A-80G), రిజిస్ట్రేషన్ చేయబడును
RTMP సర్వర్ KEY, E పేపర్ వెబ్సైట్, న్యూస్ వెబ్సైట్ చేయబడును.

Registered No : APTEL/25/A1201

# గాయత్రి వార్తలు

జాతీయ తెలుగు దినపత్రిక



విలేకరులు కావలెను
గాయత్రి వార్తలు జాతీయ తెలుగు దినపత్రికలో ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలోని అన్ని నియోజకవర్గ, మండల కేంద్రాలలో పనిచేయుటకు ఆసక్తి గల విలేకరులు కావలెను.
అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
యం. నాగేశ్వర రావు
ఎడిటర్ గాయత్రి వార్తలు
సెల్: 73860 45673

PUBLISHED FROM : DELHI - MAHARASHTRA - ANDHRA PRADESH - TELANGANA - KARNATAKA - TAMILANADU - GOA - LOCKNOW - EDITOR : M. NAGESWARARAO

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్ మంగళవారం 04-11-2025 సంపుటి : 1 సంచిక :138 ఎడిటర్ : యం నాగేశ్వరరావు పేజీలు : 4 వెల రు : 2/-

## భారీ పేలుడు.. 23 మంది మృతి


మెక్సికోలోని ఓ సూపర్ మార్కెట్లో భారీ పేలుడు జరిగింది. అక్కడి కాలమానం ప్రకారం హెర్మెసిల్లోలోని వాల్డో సూపర్ మార్కెట్లో ఈ ఘటన జరిగింది.



మెక్సికోలోని ఓ సూపర్ మార్కెట్లో భారీ పేలుడు జరిగింది. అక్కడి కాలమానం ప్రకారం హెర్మెసిల్లోలోని వాల్డో సూపర్ మార్కెట్లో ఈ ఘటన జరిగింది. మిగతా 2లో

## షెన్‌జెన్ వేదికగా తదుపరి అపెక్ శిఖరాగ్రం: జిన్‌పింగ్

వచ్చే ఏడాది నవంబర్‌లో జరిగే ఆసియా పసిఫిక్ ఆర్థిక సమాఖ్య(అపెక్) దేశాల నేతల శిఖరాగ్రానికి షెన్‌జెన్ వేదిక కానుందని చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ చెప్పారు.



బీజింగ్: వచ్చే ఏడాది నవంబర్‌లో జరిగే ఆసియా పసిఫిక్ ఆర్థిక సమాఖ్య(అపెక్) దేశాల నేతల శిఖరాగ్రానికి షెన్‌జెన్ వేదిక కానుందని చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ చెప్పారు. శనివారం ఆయన దక్షిణ కొరియాలోని గియాంగ్జులో మిగతా 2లో

## హెజ్‌బొల్లాకు మరో ఎదురు దెబ్బ

హెజ్‌బొల్లా హమాస్‌లపై ఇజ్రాయెల్ జరుపుతున్న భీకర దాడులతో పశ్చిమాసియా రగులుతూనే ఉంది.



జెరూసలేం: హెజ్‌బొల్లా హమాస్‌లపై ఇజ్రాయెల్ జరుపుతున్న భీకర దాడులతో పశ్చిమాసియా రగులుతూనే ఉంది. ఇప్పటికే మిగతా 2లో

## జోగి రమేశ్ ను సస్పెండ్ చేయగలరా?



- అన్ని ఆధారాలతోనే జోగి రమేశ్ ను అరెస్ట్ చేశారన్న పట్టాభి
- వివాదాన్ని పక్కదారి పట్టించేందుకే జగన్ కొత్త నాటకాలు అని విమర్శ
- జగన్ కుటుంబానికే నకిలీ మద్యం కమీషన్లు అని ఆరోపణ

మాజీ ముఖ్యమంత్రి జగన్ పై స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ పట్టాభి తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. నకిలీ మద్యం కేసులో అరెస్టయిన మాజీ మంత్రి జోగి రమేశ్ ను వైసీపీ నుంచి సస్పెండ్ చేసే ధైర్యం జగన్‌కు ఉందా? అని ఆయన సవాల్ విసిరారు. ములకలచెరువు మద్యం కేసులో ఆరోపణలు రాగానే తమ పార్టీ నేత జయచంద్రారెడ్డిని టీడీపీ తక్షణమే సస్పెండ్ చేసిందని గుర్తుచేశారు. టీడీపీకి, వైసీపీకి మధ్య ఉన్న వ్యత్యాసం ఇదేనని ఆయన స్పష్టం చేశారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ, మిగతా 2లో

## కృత్రిమ మేధస్సుతో అడవి ఏనుగుల

# సమస్య పరిష్కారం

పులికాట్ సరస్సుకు శీతాకాలం అతిథుల రాక మొదలైంది

సైబీరియన్ పక్షుల రాకపై సోషల్ మీడియా ఎక్స్ వేదికగా పవన్ స్పందించారు.

మిర్జా గుడా వద్ద జరిగిన భారీ ప్రమాదం తెలుగు రాష్ట్రాలను ఉలిక్కిపడేలా చేసింది.

పులికాట్ సరస్సుకు సైబీరియన్ పక్షులు వస్తున్నాయని.. వేల కిలోమీటర్లు ప్రయాణం చేసి వస్తున్న సైబీరియన్ పక్షులు, ఫ్లెమింగోలు అందరికీ కనువిందు చేయడానికి సిద్ధమయ్యాయన్నారు.

ఆహారం, విశ్రాంతి నిమిత్తం ఆరు నెలలపాటు మన పులికాట్ పరిసరాల్లో ఉంటాయని తెలిపారు.

అందుకే ప్రతి ఏటా ఈ నీటి పక్షుల రాకను ఫ్లెమింగో ఫెస్టివల్ పేరిట ఘనంగా వేడుక చేసుకుంటామన్నారు.

మూడు రోజుల పండుగకు రాష్ట్రం నలుమూలల నుంచి ఏడు నుంచి ఎనిమిది లక్షల మంది పక్షి ప్రేమికులు హాజరవడం ఫ్లెమింగోలతో ఉన్న అనుబంధానికి నిదర్శనమని ఉపముఖ్యమంత్రి చెప్పుకొచ్చారు. ముద్దుగా రాజహంస అని పిలుచుకునే ఫ్లెమింగోలు జీవ వైవిధ్యానికి ప్రతీకలుగా నిలుస్తాయన్నారు.

అక్టోబర్ మాసంలో వచ్చి మార్చిలో తిరిగి వెళ్లిపోయే ఈ విదేశీ అతిథులు... ఏపీ ఆతిథ్యం నచ్చిందో ఏమో ఈ మధ్య ఏడాది పొడుగునా కనువిందు చేస్తున్నాయని అన్నారు.

ఎకో టూరిజాన్ని అభివృద్ధి చేసే కార్యక్రమంలో భాగంగా ఫ్లెమింగోలు ఇక్కడ స్థిర నివాసం ఏర్పాటు చేసుకునేందుకు వీలుగా అటవీ శాఖ ఆధ్వర్యంలో అనుకూల పరిస్థితులు కల్పిస్తున్నామని వెల్లడించారు.

### ఘోర రోడ్డు ప్రమాదంలో 17 మంది మృతి చెందడం బాధాకరం

### మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి

### ఫ్లెమింగో ఫెస్టివల్‌కు వేళాయె.. సైబీరియన్ పక్షుల రాకపై పవన్ ట్వీట్



తెల్లవారుజామున తాండూరు నుంచి హైదరాబాద్ వస్తున్న ఆర్టీసీ బస్సును టిప్పర్ లారీ బలంగా ఢీకొట్టి..బస్సు పైనే బోల్తా కొట్టింది. దీంతో బస్సులో ఉన్న 21 మంది ప్రయాణికులు ప్రాణాలు కోల్పోయారు. ఈ షాకింగ్ ఘటనపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్పందిస్తూ.. దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

పులికాట్ సరస్సుకు శీతాకాలం అతిథుల రాక మొదలైందని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తెలిపారు. సైబీరియన్ పక్షుల రాకపై సోషల్ మీడియా ఎక్స్ వేదికగా పవన్ స్పందించారు. పులికాట్ సరస్సుకు సైబీరియన్ పక్షులు వస్తున్నాయని.. మిగతా 2లో

## బాబు ఎలాంటి వ్యక్తి అనేది ఎల్లో మీడియాకు తెలుసు'



- మతాన్ని రాజకీయాల కోసం వాడుకోవటంలో చంద్రబాబు నిష్ణాతుడు అని ఆరోపించారు మాజీ ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్ బాబు.
- ఆలయాల్లో దుర్ఘటనలు జరుగుతుంటే పవన్ కళ్యాణ్ ఏం చేస్తున్నారు? అని ప్రశ్నించారు.

మతాన్ని రాజకీయాల కోసం వాడుకోవటంలో చంద్రబాబు నిష్ణాతుడు అని ఆరోపించారు మాజీ ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్ బాబు. ఆలయాల్లో దుర్ఘటనలు జరుగుతుంటే పవన్ కళ్యాణ్ ఏం చేస్తున్నారు? అని ప్రశ్నించారు. కాశీబుగ్గ ప్రమాదం, తుపాను వైఫల్యాలను కప్పి పుచ్చటానికే మాజీ మంత్రి జోగి రమేష్ అరెస్టు అని తెలిపారు. టీడీపీ నేతల ఆధ్వర్యంలోనే నకిలీ మద్యం తయారీ అని చెప్పుకొచ్చారు. మిగతా 2లో

## మృతుల కుటుంబాలకు

# రూ.25 లక్షలు ఇవ్వాలి

### ఏపీలో అసలు ప్రభుత్వం ఉందా?

కాశీబుగ్గలో తొక్కిసలాట దురదృష్టకరమని.. మా పార్టీ తరపున బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నానని.. మండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ అన్నారు.

ఈ ప్రభుత్వం వచ్చాక 17 నెలల్లో తొక్కిసలాట జరగడం ఇది మూడోసారి.. ప్రతీ శనివారం కాశీబుగ్గ ఆలయానికి వేలాదిగా భక్తులు వస్తారు.



కాశీబుగ్గలో తొక్కిసలాట దురదృష్టకరమని.. మా పార్టీ తరపున బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నానని.. మిగతా 2లో

## 'ఆ రూల్ బ్రేక్ చేస్తే ట్రిపుల్ పెనాల్టీ వేయండి'



రవాణాశాఖ అధికారులతో మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక జూమ్ సమావేశం నిర్వహించారు

స్పెషల్ చీఫ్ సెక్రెటరీ వికాస్ రాజ్, రవాణాశాఖ కమిషనర్ ఇలాంబర్తి, జేటీసీలు, డీటీసీలు, ఇతర రవాణాశాఖ అధికారులు సమావేశంలో పాల్గొన్నారు.

రవాణాశాఖ అధికారులతో మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక మిగతా 2లో

## సైన్స్, నైతిక విలువలతో

# ల్యాబ్‌కు కొత్త రూపు

### "అప్పలరాజు మాష్టారు మీరు గ్రేట్.."

నా హృదయం ద్రవించిపోయింది

పాతపట్నం మోడల్ స్కూల్ టీచర్‌ను అభినందించిన మంత్రి నారా లోకేశ్

బోటనీ టీచర్ బల్లెడ అప్పలరాజుపై ట్విట్టర్‌లో ప్రశంసలు

'మీ బోధనా శైలి అద్భుతం'.. పాతపట్నం టీచర్‌ను మెచ్చుకున్న నారా లోకేశ్



2లో

## తేమ పేరుతో పత్తి రైతులను దోచుకుంటున్నారు



- సీసీఐ కొనుగోలు కేంద్రాల్లో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కవిత ఆగ్రహం
- సీఎం రేవంత్ రెడ్డి ప్రచారం ఆపి రైతుల సమస్యలపై దృష్టి పెట్టాలని హితవు
- తేమతో సంబంధం లేకుండా గిట్టుబాటు ధరకు పత్తి కొనాలని డిమాండ్ మిగతా 2లో

పేదలకు కనీసం సమయం ఇవ్వకుండా కూలగొట్టుడేంది?

ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అక్రమాలకు ప్రభుత్వమే అండగా ఉంది

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం

హైడ్రా కూల్చివేతలపై బాధితులతో కలిసి పవర్ పాయింట్ ప్రజెంటేషన్

రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం మీర్జాగూడ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో 17 మందికి పైగా ప్రయాణికులు మృతి చెందడంపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

ప్రమాదంలో ఈ స్థాయిలో ప్రయాణికులు మరణించడం అత్యంత బాధాకరమన్నారు.

మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తూ ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు.

ఈ ప్రమాద ఘటనపై ప్రభుత్వం వెంటనే స్పందించి మృతుల కుటుంబాలు, క్షతగాత్రులను ఆదుకోవాలని కోరారు. అలాగే గాయపడినవారికి మెరుగైన వైద్యాన్ని అందించాలన్నారు.

ఘోర ప్రమాదానికి కారణమైన కారణాలపై సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు.

## హైడ్రా మంచే అయితే ఫైవ్ స్టార్ హోటళ్లల్లో

# మీటింగ్స్ వెనక మతలబేంటి?

### 15 నెలల్లో 612 చోట్ల పేదల ఇండ్లు నేలమట్టం..

### పేదలకో న్యాయం.. పెద్దలకో న్యాయమా?

### మంత్రులు చెరువుల్లో ఇళ్లు కట్టుకుంటే ఎందుకు కూల్చలేదు?

### పెద్దపెద్ద బిల్డర్ల అక్రమ నిర్మాణాల జోలికి హైడ్రా వెళ్లదెందుకు?

రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం మీర్జాగూడ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో 17 మందికి పైగా ప్రయాణికులు మృతి చెందడంపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మిగతా 2లో



'హైదరాబాద్‌లో హైడ్రా పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలకు ఎంతో మంది బాధితులుగా మారారు. ఈ రెండేళ్లలో రేవంత్‌రెడ్డి సర్కారు ఒక్క ఇటుక పెట్టలేదు.. ఒక్క కొత్త కట్టడం లేదు. రేవంత్‌రెడ్డి చేసింది ఏంటి అంటే.. కూలగొట్టడమే'అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తంచేశారు.



## ఆర్టీసీ బస్సును ఢీకొట్టిన కంకర లారీ..

# 19 మంది దుర్మరణం!

రంగారెడ్డి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. తాండూరు డిపోనకు చెందిన ఆర్టీసీ బస్సును కంకర లోడుతో వెళ్తున్న లారీ ఢీకొట్టింది. చేవెళ్ల మండలం మీర్జాగూడ సమీపంలో ఈ ఘటన చోటుచేసుకుంది. బస్సుపై కంకర లోడు పడిపోవడంతో పలువురు ప్రయాణికులు దానికింద కూరుకుపోయారు. ఈ ప్రమాదంలో 19 మంది మృతి చెందగా.. 20 మంది తీవ్రంగా గాయపడ్డారు.

# భారీ పేలుడు.. 23 మంది మృతి

ప్రమాదంలో 23 మంది ప్రాణాలు కోల్పోగా.. మరో 12 మంది గాయపడ్డారు. మృతుల్లో పలువురు చిన్నారులు కూడా ఉన్నట్లు సమాచారం. ఈ ప్రమాద ఘటనను రాష్ట్ర గవర్నర్ అల్ఫోన్సో దురాజో ధృవీకరించారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. పేలుడుకి గల కారణాలు తెలియాల్సి ఉందన్నారు. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.మెక్సికో సిటీలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. హెర్మోసిల్లో సిటీ సెంటర్‌లో ఉన్న ఓ సూపర్ మార్కెట్ లో భారీ పేలుడు సంభవించింది. అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది.ఈ ఘటనలో 23 మందికి పైగా మరణించారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. మృతుల్లో పిల్లలు, మహిళలు ఉన్నారు. ఈ ఘటన పట్ల సోనోరా స్టేట్ గవర్నర్ అల్ఫోన్సో దురాజో దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఈ ప్రమాదానికి గల కారణాలను తెలుసుకోవడానికి సమగ్రమైన, పారదర్శకమైన దర్యాప్తుకు ఆదేశించినట్లు వెల్లడించారు.మెక్సికో ప్రస్తుతం "డే ఆఫ్ ది డెడ్" పండుగను జరుపుకుంటోంది. మరణించిన తమ కుటుంబ సభ్యులను స్మరించుకోవడం ఈ పండగ ముఖ్య ఉద్దేశం. భారత్ లో ఆల్ సోల్స్ డే తరహాలో మెక్సికోవాసులు డే ఆఫ్ ది డెడ్ ను జరుపుకొంటారు. సమాధుల వద్దకు వెళ్లి నివాళి అర్పిస్తారు. ఈ నేపథ్యంలో అక్కడి సూపర్ మార్కెట్లు రద్దీతో నిండిపోయాయి. మరణించిన వారికి ఇష్టమైన వస్తువులను కొనుగోలు చేసే వారితో నిండిపోయాయి.ఈ పరిస్థితుల మధ్య ఈ దుర్ఘటన సంభవించింది. మెక్సికో ఉత్తర ప్రాంతంలో గల హెర్మోసిల్లో సిటీ సెంటర్ లో గల సూపర్ మార్కెట్ లో ఈ పేలుడు సంభవించింది. తొలుత దట్టమైన పొగ వెలువడింది. ఆ వెంటనే మంటలు చెలరేగాయి. సూపర్ మార్కెట్ లో ఉంచిన కొన్ని కెమికల్స్ కు మంటలు అంటుకోవడంతో ఒక్కసారిగా పేలుడు సంభవించింది. సూపర్ మార్కెట్ కాంప్లెక్స్ కుప్పకూలింది. ఈ ఘటనలో 23 మంది సంఘటన స్థలంలోనే మృత్యువాత పడ్డారు. పలువురికి తీవ్ర గాయాలయ్యాయి.సమాచారం అందినే వెంటనే పోలీసులు, అగ్నిమాపక, రెడ్ క్రాస్ సిబ్బంది హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకున్నారు. సహాయక చర్యలను చేపట్టారు. గాయపడ్డ వారిని సమీప ఆసుపత్రులకు తరలించారు.

## షెన్‌జెన్ వేదికగా తదుపరి అపెక్ శిఖరాగ్రం: జిన్‌పింగ్

జరుగుతున్న అపెక్ సమావేశంలో ఈ విషయం ప్రకటించారు. ఈ మేరకు అపెక్ దేశాలు ఏకగ్రీవంగా నిర్ణయం తీసుకున్నాయి. పసిఫిక్ తీరంలో ఒకప్పుడు చేపల వేటకు మాత్రమే పరిమితమైన షెన్‌జెన్ కొన్ని దశాబ్దాల్లోనే అంతర్జాతీయ స్థాయి నగరంగా మారిందని జిన్‌పింగ్ అన్నారు. ఆసియా%–%పసిఫిక్ ప్రాంత దేశాల ఆర్థిక వ్యవస్థలు పరస్పర ప్రయోజనకరమైన సహకారాన్ని బలోపేతం చేయాలి. కొత్త అవకాశాలను అందిపుచ్చుకోవాలి. సవాళ్లను ఎదుర్కొంటూ సుస్థిరమైన, సంపద్వంతమైన భవిష్యత్తును సృష్టించాలి'అని జిన్‌పింగ్ పిలుపునిచ్చారని చైనా అధికార వార్తా సంస్థ జిన్హువా తెలిపింది.

# హెజ్‌బొల్లాకు మరో ఎదురు దెబ్బ

ఈ మిలిటెంట్ సంస్థల అగ్రనేతలను ఐడీఎఫ్ మట్టుబెట్టింది. ఈక్రమంలోనే హెజ్‌బొల్లాకు చెందిన రద్వాన్ ఫోర్స్‌పై ఐడీఎఫ్ దాడికి దిగింది. ఈ దాడిలో రద్వాన్ ఫోర్స్‌కు చెందిన నలుగురు ఉగ్రవాదులు హతమయ్యారు. వీరిలో ఒకరు హెజ్‌బొల్లాకు ఆయుధాల సరఫరా, ఉగ్రవాద మౌలిక సదుపాయాల పునరుద్ధరణలో కీలక పాత్ర పోషించినట్టు ఐడీఎఫ్ వెల్లడించింది.

# జోగి రమేశ్ ను సస్పెండ్ చేయగలరా?

నకిలీ మద్యం కేసును పక్కదారి పట్టించేందుకే జగన్ కొత్త నాటకాలకు తెరలేపుతున్నారని ఆరోపించారు. పక్కా ఆధారాలతోనే జోగి రమేశ్ ను అధికారులు అరెస్ట్ చేశారని, ఇందులో ఎలాంటి రాజకీయ కక్ష సాధింపు లేదని తెలిపారు. ఈ కేసులో నిందితులైన అద్దేపల్లి సోదరులతో జోగి రమేశ్ జరిపిన ఫోన్ సంభాషణలు, వాట్సాప్ చాటింగ్‌లు వాస్తవం కాదా? అని పట్టాభి నిలదీశారు."నకిలీ మద్యం దందా ద్వారా వైసీపీ నేతలు కోట్లాది రూపాయలు దండుకున్నది నిజం కాదా? విదేశాల్లో నడిపిన దందాను ఇక్కడ కూడా అమలు చేయడానికి శిక్షణ ఇచ్చి, నకిలీ మద్యం తయారు చేయించింది వాస్తవం కాదా?" అని పట్టాభి ప్రశ్నల వర్షం కురిపించారు. ఈ మొత్తం వ్యవహారం జగన్ కుటుంబ సభ్యులకు కమీషన్లు ముట్టజెప్పడానికే సాగిందని ఆయన సంచలన ఆరోపణలు చేశారు. నైతిక విలువలు ఉంటే తక్షణమే జోగి రమేశ్ పై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డిపై స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ పట్టాభి ఫైర్ అయ్యారు. వైసీపీ నుంచి జోగి రమేష్‌ను సస్పెండ్ చేయగలవా అంటూ జగన్‌కు సవాల్ విసిరారు.

## బాబు ఎలాంటి వ్యక్తి అనేది ఎల్లో మీడియాకు తెలుసు'

మాజీ ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్ బాబు తాడేపల్లిలో మీడియాతో మాట్లాడుతూ..'కాశీ బుగ్గ ప్రమాద మృతులకు కోటి రూపాయల చొప్పున పరిహారం అందించాలి. ఆలయం ప్రైవేటు వారిదంటూ తప్పించుకోవాలనుకుంటే కుదరదు. వేల మంది భక్తులు ఆలయానికి వస్తుంటే పోలీసులు ఏం చేస్తున్నారు?. ప్రభుత్వ ఇంటెలిజెన్స్ వ్యవస్థ ఏం చేస్తోంది?. వీటికి సమాధానం చెప్పకుండా డైవర్షన్ రాజకీయాలు చేస్తామంటే జనం సహించరు. మతాన్ని రాజకీయాల కోసం వాడుకోవటంలో చంద్రబాబు నిష్ణాతుడు. ఆలయాల్లో దుర్ఘటనలు జరుగుతుంటే పవన్ కళ్యాణ్ ఏం చేస్తున్నారు?. డైవర్షన్ రాజకీయాలు చంద్రబాబుకు కొత్త కాదు.కాశీబుగ్గ ప్రమాదం, తుపాను వైఫల్యాలను కప్పి పుచ్చటానికే జోగి రమేష్ అరెస్టు. నకిలీ మద్యం గురించి మాట్లాడినందుకు జోగిని అరెస్టు చేశారు. ప్రతి మూడు సీసాల్లో ఒకటి నకిలీ మద్యమే. డైవర్షన్ బాబు.. చంద్రబాబు. ప్రజలను కాపాడటానికి అధికారంలోకి వచ్చారా? లేక డైవర్షన్ రాజకీయాలు చేయడానికా?. జయచంద్రారెడ్డి, ఆయన తమ్ముడు, పీఏలను ఎందుకు వదిలేశారు?. జనార్ధనే నకిలీ మద్యం కేసు నిందితుడు. టీడీపీ నేతల ఆధ్వర్యంలోనే నకిలీ మద్యం తయారీ జరిగింది. దాన్ని ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేస్తున్నారు. అమెరికాకు కూడా తెలియని టెక్నాలజీ నా దగ్గర ఉందనే చంద్రబాబు నకిలీ మద్యం తయారవుతున్న విషయం తెలియలేదా?.

# తేమ పేరుతో పత్తి రైతులను దోచుకుంటున్నారు

రాష్ట్రంలో పత్తి రైతుల పరిస్థితి దయనీయంగా మారిందని, తేమ పేరుతో కొనుగోలు కేంద్రాల్లో వారిని దారుణంగా మోసం చేస్తున్నారని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) కేంద్రాల్లో అధికారులు సృష్టిస్తున్న ఇబ్బందుల వల్ల రైతులు గిట్టుబాటు ధర కోల్పోయి, ప్రైవేటు వ్యాపారులను ఆశ్రయించాల్సి వస్తోందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.ఆదిలాబాద్ జిల్లాలో చేపట్టిన 'జాగృతి జనం బాట' కార్యక్రమంలో భాగంగా ఆమె జిల్లా కేంద్రంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. "తేమ సాకుతో సీసీఐ అధికారులు రైతులను ఇబ్బంది పెడుతున్నారు. దీంతో దిక్కులేక రైతులు తమ పంటను ప్రైవేటుకు అమ్ముకుంటున్నారు. ఈ ప్రాంతంలో బీజేపీకి చెందిన ఎంపీ, ఎమ్మెల్యేలు ఉన్నప్పటికీ రైతులకు ఎలాంటి ప్రయోజనం లేకుండా పోయింది" అని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జూబ్లీహిల్స్‌లో ప్రచారం ఆపి, తక్షణమే రైతుల సమస్యలపై దృష్టి సారించాలని హితవు పలికారు. తేమ శాతంతో సంబంధం లేకుండా పత్తిని గిట్టుబాటు ధరకు సీసీఐ కొనుగోలు చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు.అంతకుముందు ఆదిలాబాద్‌కు చేరుకున్న కవితకు తెలంగాణ జాగృతి నాయకులు, ఆదివాసీలు గుస్సాడీ నృత్యాలు, సంప్రదాయ వాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు. జిల్లా కేంద్రంలోని ఆదివాసీల ఆరాధ్య దైవం కొమురం భీం విగ్రహానికి ఆమె పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం స్థానిక రైతులు, ఆదివాసీలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

## నా ముఖంపై గడ్డం, తలపై టోపీ ఉండటమే నన్ను 'తీవ్రవాది'గా చేసిందా?

అని సంబోధించారని ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కిషన్‌గంజ్‌లో జరిగిన ఓ ప్రచార సభలో ఆయన మాట్లాడుతూ, తేజస్విపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ఒక ఇంటర్వ్యూలో, ఒవైసీతో పొత్తు ఎందుకు పెట్టుకోలేదని తేజస్విని అడగ్గా.. "ఒవైసీ ఒక అతివాది, ఛాందసవాది... తీవ్రవాది" అని సమాధానమిచ్చారని అసదుద్దీన్ ఆరోపించారు. "నా ముఖంపై గడ్డం, తలపై టోపీ ఉండటమే నన్ను తీవ్రవాదిగా చేసిందా? నేను నా మతాన్ని గర్వంగా పాటిస్తున్నందుకే నన్ను ఇలా అంటారా? మీ తండ్రి (లాలూ ప్రసాద్ యాదవ్)కి భయపడని వాడిని, లొంగని వాడిని చూసి మీకు ఇంత ద్వేషమా?" అని ఒవైసీ ప్రశ్నించారు. తేజస్వి యాదవ్ పాకిస్థాన్ భాష మాట్లాడుతున్నారని ఆయన తీవ్రంగా విమర్శించారు. ఈ మేరకు ఒవైసీ ప్రసంగం, తేజస్వి వ్యాఖ్యలకు సంబంధించిన ఆడియో క్లిప్‌ను ఎంఐఎం పార్టీ 'ఎక్స్'లో పంచుకుంది.2025 బీహార్ ఎన్నికల కోసం మహాఘట్‌బంధన్‌తో సీట్ల సర్దుబాటుకు ఎంఐఎం ప్రయత్నించింది. దాదాపు ఆరు స్థానాలు ఆశించినప్పటికీ, ఆర్జేడీ నుంచి ఎలాంటి స్పందన రాలేదు. దీంతో చర్చలు విఫలమయ్యాయి. ఈ నేపథ్యంలోనే ఒవైసీ, తేజస్విపై విమర్శల దాడి పెంచారు. రాష్ట్రంలోని 243 స్థానాల్లో 100 స్థానాల్లో తమ పార్టీ ఒంటరిగా పోటీ చేస్తుందని, అవసరమైతే భావసారూప్యత కలిగిన పార్టీలతో కలిసి 'థర్డ్ ఫ్రంట్' ఏర్పాటు చేస్తామని ఒవైసీ ప్రకటించారు.2020 ఎన్నికల్లో ఎంఐఎం పార్టీ సీమాంచల్ ప్రాంతంలో 5 స్థానాలు గెలుచుకుంది. అయితే, గెలిచిన ఐదుగురిలో నలుగురు ఎమ్మెల్యేలు తర్వాత ఆర్జేడీలో చేరారు. బీహార్ జనాభాలో 17.7 శాతం ఉన్న ముస్లింలకు సరైన రాజకీయ నాయకత్వం లేదని, ఆ లోటును తాము భర్తీ చేస్తామని ఒవైసీ చెబుతున్నారు.

# పెట్టుబడుల ఆకర్షణే ప్రధాన లక్ష్యం

ఆంధ్రప్రదేశ్ పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ దుబాయ్ పర్యటన ప్రారంభమైంది. ఆయన బృందం దుబాయ్ కు చేరుకుంది. రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించడమే ప్రధాన లక్ష్యంగా మంత్రి నారాయణ బృందం దుబాయ్ పర్యటన సాగనుంది.విశాఖపట్నంలో నవంబరు 14, 15 తేదీల్లో జరగనున్న సీఐఐ భాగస్వామ్య సదస్సుకు పారిశ్రామికవేత్తలను మంత్రి ఆహ్వానించనున్నారు. పర్యటనలో భాగంగా ప్రముఖ రియాలిటీ సంస్థ శోభా గ్రూప్ డైరెక్టర్ జ్యోత్స్న హెగ్డే, హెల్త్ కేర్ సంస్థ ఆస్టర్ గ్రూప్ ప్రతినిధులతో మంత్రి భేటీ అవుతారు. కేఈఎఫ్ హోల్డింగ్స్ ఛైర్మన్ ఫైజల్, బుర్జీల్ హోల్డింగ్స్ ప్రతినిధులతో విడి సమావేశమవుతారు. అనంతరం దుబాయ్ ఇండియన్ కాన్సులేట్ జనరల్ సతీశ్ శివన్ తో మంత్రి నారాయణ బృందం భేటీ అవుతుంది.

# కృత్రిమ మేధస్సుతో అడవి ఏనుగుల సమస్య పరిష్కారం

వేల కిలోమీటర్లు ప్రయాణం చేసి వస్తున్న సైబీరియన్ పక్షులు, ఫ్లెమింగోలు అందరికీ కనువిందు చేయడానికి సిద్ధమయ్యాయన్నారు. ఆహారం, విశ్రాంతి నిమిత్తం ఆరు నెలలపాటు మన పులికాట్ పరిసరాల్లో ఉంటాయని తెలిపారు. అందుకే ప్రతి ఏటా ఈ నీటి పక్షుల రాకను 'ఫ్లెమింగో ఫెస్టివల్' పేరిట ఘనంగా వేడుక చేసుకుంటా మన్నారు.మూడు రోజుల పండుగకు రాష్ట్రం నలుమూలల నుంచి ఏడు నుంచి ఎనిమిది లక్షల మంది పక్షి ప్రేమికులు హాజరవడం ఫ్లెమింగోలతో ఉన్న అనుబంధానికి నిదర్శనమని ఉపముఖ్యమంత్రి చెప్పుకొచ్చారు. ముద్దుగా రాజహంస అని పిలుచుకునే ఫ్లెమింగోలు జీవ వైవిధ్యానికి ప్రతీకలుగా నిలుస్తాయన్నారు. అక్టోబర్ మాసంలో వచ్చి మార్చిలో తిరిగి వెళ్లిపోయే ఈ విదేశీ అతిథులు... ఏపీ ఆతిథ్యం నచ్చిందో ఏమో ఈ మధ్య ఏడాది పొడుగునా కనువిందు చేస్తున్నాయని అన్నారు.ఎకో టూరిజాన్ని అభివృద్ధి చేసే కార్యక్రమంలో భాగంగా ఫ్లెమింగోలు ఇక్కడ స్థిర నివాసం ఏర్పాటు చేసుకునేందుకు వీలుగా అటవీ శాఖ ఆధ్వర్యంలో అనుకూల పరిస్థితులు కల్పిస్తున్నామని వెల్లడించారు. ఫ్లెమింగోల ఆహారం, విశ్రాంతి, భద్రతకు ఇబ్బందులు కలగకుండా గత కొంత కాలంగా తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలనిస్తున్నాయన్నారు. ఈసారి మూడు రోజుల పండుగతో సరిపెట్టకుండా ఎకో టూరిజాన్ని విస్తరించే ప్రక్రియలో భాగంగా ఫోటోగ్రఫీ, బర్డ్ సీయింగ్, ఎకో క్లబ్ పేరిట వివిధ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామని తెలిపారు. మొంథా తుఫానుకు ముందు నుంచే ఫ్లెమింగోల రాక మొదలయ్యిందని పవన్ అన్నారు.పెను గాలులు, భారీ వర్షాలకు వాటి స్థావరాలకు ఇబ్బంది కలగకుండా అటవీ శాఖ ఆధ్వర్యంలో తగు చర్యలు చేపట్టామన్నారు. రానున్న మూడు నెలలు ఫ్లెమింగోల రక్షణపై ప్రత్యేకంగా శ్రద్ధ పెట్టాలని అటవీ అధికారులకు దిశానిర్దేశం చేశామని తెలిపారు. పులికాట్‌ను ఫ్లెమింగోల శాశ్వత నివాస స్థావరంగా మార్చేందుకు అనుకూలమైన పరిస్థితులు కల్పించేందుకు కృషి చేస్తున్నామన్నారు. భవిష్యత్తులో ఈ ప్రాంతాన్ని ఎకో టూరిజానికి గమ్యస్థానంగా తీర్చిదిద్దే విధంగా చర్యలు తీసుకుంటున్నామంటూ సామాజిక మాధ్యమం ఎక్స్‌లో వింగ్డ్ గెస్ట్స్ ఆఫ్ ఏపీ అని హ్యాష్ ట్యాగ్‌తో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ట్వీట్ చేశారు.రంగారెడ్డి జిల్లా, చేవెళ్ల మండలం.. మిర్జా గుడా వద్ద జరిగిన భారీ ప్రమాదం తెలుగు రాష్ట్రాలను ఉలిక్కిపడేలా చేసింది. తెల్లవారుజామున తాండూరు నుంచి హైదరాబాద్ వస్తున్న ఆర్టీసీ బస్సును టిప్పర్ లారీ బలంగా ఢీకొట్టి..బస్సు పైనే బోల్తా కొట్టింది. దీంతో బస్సులో ఉన్న 21 మంది ప్రయాణికులు ప్రాణాలు కోల్పోయారు. ఈ షాకింగ్ ఘటనపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్పందిస్తూ.. దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. ఘోర రోడ్డు ప్రమాదంలో 17 మంది మృతి చెందడం బాధాకరం. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలంగాణ ప్రభుత్వాన్ని కోరుతున్నాను అని పవన్ కళ్యాణ్ తన ట్వీట్ లో రాసుకొచ్చారు. ఘోర రోడ్డు ప్రమాదంలో మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నట్లు ప్రత్యక్ష సాక్షులు తెలుపుతున్నారు.మొంథా తుఫాను కారణంగా నష్టపోయిన చేనేతలకు ఏపీ ప్రభుత్వం భరోసా కల్పిస్తోంది. తుఫాను కారణంగా నష్టపోయిన నేతన్నకు నష్టపరిహారాన్ని ప్రకటించింది.నూలు, రంగులు, రసాయనాలు నష్టపోయిన వారికి రూ.5వేలను ఇవ్వనుంది. వర్షాల కారణంగా ఉపాధి కోల్పోయిన చేనేత కార్మిక కుటుంబాలకు 50 కేజీల బియ్యం, లీటర్ పామాయిల్, కందిపప్పు, ఉల్లిపాయలు, బంగాళాదుంపలు, కేజీ పంచదార లెక్కన నిత్యావసరాలు పంపిణీ చేయనుంది.వివరాలు వెల్లడించిన మంత్రి సవిత..ఈ మేరకు రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్. సవిత వివరాలను వెల్లడించారు. ఇటీవల తుఫాను కారణంగా రైతులతో పాటు నేతన్నలు కూడా నష్టపోయారన్నారు. వారి కుటుంబాలను ఆదుకునేందుకు సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ఏపీ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 27,982 మంది చేనేత కుటుంబాలు బాధితులుగా మారినట్లు గుర్తించామన్నారు. 718 మందికి చెందిన నూలు, రంగులు, రసాయనాలు వంటి ఇతర వస్తువులు నీటిలో తడిచిపోయాయన్నారు. డాక్టర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో 4,278 కుటుంబాలు, కృష్ణాలో 3,900 కుటుంబాలు, శ్రీకాకుళంలో 3,333 కుటుంబాలు, నెల్లూరులో 2,400 కుటుంబాలు, తిరుపతి జిల్లాలో 1700 కుటుంబాలు తుఫాను వల్ల నష్టపోయాయని తెలిపారు.

# హైడ్రా మంచే అయితే ఫైవ్ స్టార్ హోటళ్లల్లో మీటింగ్స్ వెనక మతలబేంటి?

కేటీఆర్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.ప్రమాదంలో ఈ స్థాయిలో ప్రయాణికులు మరణించడం అత్యంత బాధాకర మన్నారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తూ ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు.ఈ ప్రమాద ఘటనపై ప్రభుత్వం వెంటనే స్పందించి మృతుల కుటుంబాలు, క్షతగాత్రులను ఆదుకోవాలని కోరారు. అలాగే గాయపడినవారికి మెరుగైన వైద్యాన్ని అందించాలన్నారు. ఘోర ప్రమాదానికి కారణమైన కారణాలపై సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. కాగా.. ప్రమాదంలో 24 మందికి గాయాలవ్వగా వారిలో ఐదుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. మృతులు, క్షతగాత్రుల్లో అధికంగా ఉద్యోగులు, విద్యార్థులు ఉన్నట్లు సమాచారం. వీకెండ్ కి ఇంటికి వెళ్లి తిరిగి హైదరాబాద్ కు వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది.యూపీలో బుల్డోజర్ ను అడ్డుకుంటానని చెబుతున్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తెలంగాణలో హైడ్రా పేరుతో పేదల ఇండ్లు కూలుస్తుంటే ఎందుకు మాట్లాడటం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు.కాంగ్రెస్ పాలనలో పేదలకు ఒక న్యాయం.. పెద్దలకు మరో న్యాయమా అని నిలదీశారు. ఇవాళ తెలంగాణ భవన్?లో హైడ్రా బాధితులతో కేటీఆర్ సమావేశం అయ్యారు. హైడ్రా పని తీరుపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిన కేటీఆర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ పేదల ఇండ్లను కూల్చే హైడ్రా చేసేది మంచే అయితే.. ఫైవ్ స్టార్ హోటళ్లల్లో మీటింగ్స్ పెట్టడం వెనక ఉన్న ఆంతర్యం ఏమిటి? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వానిది నిజంగానే ప్రజా పాలన అయితే.. కాంగ్రెస్ నాయకులకు నిజంగానే చిత్తశుద్ధి ఉంటే.. పెద్దల ఇండ్లను ఎందుకు కూల్చలేదు, కనీసం నోటీసులు అయినా ఎందుకు ఇవ్వలేదని నిలదీశారు.గతంలో భట్టి విక్రమార్క హైడ్రా చేస్తోంది గొప్పదని పలువురి పేర్లను ప్రస్తావించారని మరి హైడ్రా బుల్డోజర్లు అటువైపు ఎందుకు వెళ్లడం లేదని ప్రశ్నించారు. హైడ్రా బాధితులకు బీఆర్ఎస్ అండగా ఉంటుందన్నారు. హైడ్రా అధికారుల తీరుపై మండిపడ్డ కేటీఆర్ ఇది ప్రభుత్వ యాంత్రాంగమా లేక రేవంత్ రెడ్డి ప్రైవేట్ సైన్యమా అని నిలదీశారు. మంత్రి వివేక్ వెంకట స్వామి ఇళ్లు హిమాయత్ సాగర్ లో ఎఫ్టీఎల్ పరిధిలోపలే ఉందని, సీఎం రేవంత్ రెడ్డి సోదరుడు తిరుపతి రెడ్డి బఫర్ జోన్ లోనే ఉన్నారు. కానీ వీళ్లపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు.పేదల ఇళ్లపై బుల్డోజర్ నడుపుతూ, పెద్దల ఇళ్లకు మాత్రం చుట్టంలా మారిందని రేవంత్ సర్కార్ విధానాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా విమర్శించారు.ఈ మేరకు ఆయన ఆదివారం ట్విట్టర్ వేదికగా వెల్లడించారు. సామాన్యులపై కర్కశ చర్యలు, అధికార వర్గాలపై సహన వైఖరి ప్రదర్శించడం రేవంత్ ప్రభుత్వానికి తగదని ఆయన మండిపడ్డారు. 'సామాన్యుల ఇళ్లు నిరాక్షిణ్యంగా కూల్చివేస్తూ, బడా బాబులకు మాత్రం నెలల తరబడి గడువులు ఇస్తున్న రేవంత్ సర్కారు ఇదేనా ప్రజాపాలన?' అని ప్రశ్నించారు. '15 నెలల్లో 612 చోట్ల పేదల ఇండ్లు నేలమట్టం చేశారు. కానీ అధికార పార్టీ నాయకులు, మంత్రులు, ప్రభుత్వ పెద్దల అక్రమ నిర్మాణాలపై మాత్రం చర్యలు తీసుకోలేదు' అని కేటీఆర్ ఎద్దేవా చేశారు.'ఇండ్లు కూల్చేయడమే ఇందిరమ్మ రాజ్యమా? ప్రజలను భయభ్రాంతులకు గురి చేయడమే ప్రజాస్వామ్యమా? 'గరీబోంకో హటావో' అనేదే కాంగ్రెస్ సిద్ధాంతమా?' అంటూ రేవంత్ రెడ్డి పాలనను ఆయన తీవ్రంగా విమర్శించారు. హైడ్రా పేరిట హైదరాబాదులో కాంగ్రెస్ సర్కారు చేస్తున్న విధ్వంసం, అవినీతి, అక్రమాలపై మాట్లాడుకుందాం అని, తెలంగాణ భవన్ వేదికగా ఈ రోజు ఉదయం 11 గంటలకు సమావేశంలో ప్రజల గోసను పరిగణనలోకి తీసుకుంటామని ట్వీట్‌లో తెలిపారు.'హైదరాబాద్‌లో హైడ్రా పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలకు ఎంతో మంది బాధితులుగా మారారు. ఈ రెండేళ్లలో రేవంత్‌రెడ్డి సర్కారు ఒక్క ఇటుక పెట్టలేదు.. ఒక్క కొత్త కట్టడం లేదు. రేవంత్‌రెడ్డి చేసింది ఏంటి అంటే.. కూలగొట్టడమే'అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తంచేశారు. మరో 500 రోజుల్లో కేసీఆర్ ప్రభుత్వం తిరిగి రానుందని, అప్పుడు బాధితులందరికీ న్యాయం చేస్తామని తెలిపారు. తెలంగాణ భవన్‌లో ఆదివారం హైడ్రా బాధితులతో కలిసి నిర్వహించిన కార్యక్రమంలో ఆయన.. హైడ్రా కూల్చివేతలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. 'హైడ్రా అరాచకాలు: పెద్దలకు న్యాయం, పేదలకు అన్యాయం'పేరుతో ఎగ్జిబిషన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. 'కాంగ్రెస్ పాలనలో పెద్దలకు ఒక న్యాయం, పేదలకు మరో న్యాయం లభిస్తోందని దుయ్యబట్టారు. చాంద్రాయణగుట్టలో స్కూళ్లు కూడా కూల్చివేసిన ప్రభుత్వం, గర్భిణులను పక్కకు తోసేసి, మూడేళ్ల చిన్నారులు భోజనం లేకుండా ఏడ్చేలా చేసిందని ఆగ్రహం వ్యక్తంచేశారు. 'ఒక ఇంటి గృహప్రవేశం చేసి వారం రోజులు కాలేదు.. బుల్డోజర్ వచ్చి కూల్చేసింది. ఇది మానవత్వం లేని చర్య'అని ఆవేదన వ్యక్తం చేశారు. హైడ్రా బాధితుల బాధ అందరికీ అర్థమవ్వాలని అన్నారు. గత రెండేళ్లలో రేవంత్ రెడ్డి చేసింది కేవలం కూల్చివేతలే'అని విమర్శించారు.

వాళ్ల దగ్గరకు హైడ్రా వెళ్లగలదా?

ప్రభుత్వానికి అందరూ సమానమైతే అక్రమంగా ఇళ్లు నిర్మించుకొని ఉంటున్న పెద్దవాళ్ల జోలికి ఎందుకు వెళ్లటంలేదని కేటీఆర్ ప్రశ్నించారు. 'పెద్దపెద్ద బిల్డర్ల జోలికి ఎందుకు వెళ్లలేదు? పేదలకు న్యాయం చేయాలనుకుంటే.. ఫైవ్ స్టార్ హోటళ్లలో సమావేశాలు ఎందుకు పెడుతున్నట్టు? పేదల ఇళ్లు కూలగొట్టలేదని హైడ్రా కమిషనర్ చెబుతున్నారు. పేపర్లు, కోర్టు తీర్పులు ఉన్నా కూడా.. ఆలస్యం చేస్తే కోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకుంటారని అంటున్నారు. ఇలా చేస్తే ఇక ప్రజాస్వామ్యం ఎందుకు? కోర్టులు ఎందుకు? ఎఫ్‌టీఎల్‌లో ఇళ్లు కడితే ఎవరినీ వదలం అని చెప్పి పెద్దలను వదిలేశారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి చెరువును పూడ్చి ఇల్లు కట్టారు. మరో మంత్రి వివేక్ కూడా హిమాయత్ సాగర్ చెరువు వద్ద ఇల్లు కట్టుకున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి అన్న తిరుపతిరెడ్డి దుర్గం చెరువు ఎఫ్‌టీఎల్‌లో ఇల్లు కట్టుకున్నారు. సున్నం చెరువులో ఇల్లు కట్టుకున్న పేదలది తప్పు.. దుర్గం చెరువులో కట్టిన తిరుపతిరెడ్డిది ఒప్పా? ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి చెరువు మధ్యలోనే ఇల్లు కట్టుకున్నారు. మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి చెరువులోనే ఇల్లు కట్టుకున్నారు. వాళ్ల దగ్గరకు వెళ్లి నోటీసులు ఇచ్చే దమ్ము హైడ్రా అధికారులకు ఉందా? శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ.. గాజులరామారంలో 11 ఎకరాల ఆక్రమణకు ప్రభుత్వమే అండగా ఉంది. పేదలను వెళ్లగొట్టి గాంధీకి మాత్రం అండగా నిలిచారు. మూసీ నదిలో అడ్డంగా కట్టిన బిల్డింగ్‌ను కూడా ఇప్పటివరకు ఆపలేదు. మంత్రులు, పెద్దపెద్ద నాయకులకు ప్రభుత్వం అండగా ఉంటుంది..పేదలపైకి బుల్డోజర్లు పంపుతుంది. అందుకే మేం హైడ్రాను వ్యతిరేకిస్తున్నాం'అని కేటీఆర్ స్పష్టంచేశారు.

# మృతుల కుటుంబాలకు రూ.25 లక్షలు ఇవ్వాలి

మండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ అన్నారు. కాశీబుగ్గ ప్రమాద బాధితులను పరామర్శించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఈ ప్రభుత్వం వచ్చాక 17 నెలల్లో తొక్కిసలాట జరగడం ఇది మూడోసారి.. ప్రతీ శనివారం కాశీబుగ్గ ఆలయానికి వేలాదిగా భక్తులు వస్తారు. అంచనా వేయాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉంది" అని బొత్స నిలదీశారు."చంద్రబాబు బాధ్యత లేకుండా మాట్లాడుతున్నారు. ఘటనకు ముందురోజే సమాచారం ఇచ్చానని ఆలయ ధర్మకర్త చెప్పారు. కాశీబుగ్గలో స్థానిక పోలీసులు ఏం చేస్తున్నారు?.కాశీబుగ్గ తొక్కిసలాట ఘటనపై సమగ్ర దర్యాప్తు జరిగి.. ప్రభుత్వ నిర్లక్ష్యం బయటపడాలి. తిరుపతి, సింహాచలం ఘటనల్లో ఎవరి మీద చర్యలు తీసుకున్నారు?. పోలీసులు లేకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యం కాదా..?. ఈ రాష్ట్రంలో ప్రభుత్వం ఉందా? లేదా?" అంటూ బొత్స ప్రశ్నించారు.సనాతన ధర్మం అని పెద్ద పెద్ద మాటలు చెప్తారు. బయటకు చెప్పే మాటలు వేరు.. చేష్టలు వేరు.. దేవుడికి కూడా కోపం ఉంది. అందుకే ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయి. సమగ్ర విచారణ జరపాలి. భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు జరక్కుండా చూడాలి. ప్రభుత్వ పెద్దలు ఎవరు బాధ్యత వహిస్తారో చెప్పాలి. సిట్టింగ్ లేదా రిటైర్డ్ జడ్జితో విచారణ జరపాలి. అప్పుడే వాస్తవాలు బయటకు వస్తాయి. నిమిత్తమాత్రులం అంటే కుదరదు.. ప్రజలకు సమాధానం చెప్పాలి. నష్ట పరిహారం రూ. 25 లక్షలు ఇవ్వాలి" అని బొత్స సత్యనారాయణ డిమాండ్ చేశారు.సీదిరి అప్పలరాజు మాట్లాడుతూ.. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా కాశీబుగ్గ తొక్కిసలాట జరిగింది. మహిళలే అధికంగా చనిపోయారు. వైఎస్ జగన్ ఆదేశాల మేరకు బాధితులకు ప్రాథమిక వైద్య సహాయం అందించాం.. ఈరోజు వైఎస్సార్‌సీపీ నేతలు అందరం కలిసి బాధితులను పరామర్శించాం. మృతుల కుటుంబాలకు రూ.25 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశాం..కురసాల కన్నబాబు మాట్లాడుతూ.. కాశీబుగ్గ ఘటన కలిచివేసింది.. క్షతగాత్రులంతా నిరుపేదలు. నిమితమాత్రులమంటూ బాబు వైరాగ్యం ప్రదర్శిస్తున్నాడు. ప్రైవేట్ ఆలయం అని మాట్లాడుతున్నారు. ఆసుపత్రులను ప్రైవేటుకు ఇచ్చినట్టు.. ఆలయాలను కూడా ప్రైవేటుకు ఇస్తున్నామని చెప్పండి. సినిమా హీరోయిన్ వస్తే రోప్ పార్టీ వేసి భద్రత ఇచ్చినప్పుడు ఇక్కడ ఎందుకు భద్రత ఇవ్వలేదు.

# సైన్స్, నైతిక విలువలతో ల్యాబ్‌కు కొత్త రూపు

పాతపట్నం మోడల్ స్కూల్‌లో బోటనీ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న అప్పలరాజు, తోటి సిబ్బంది సహకారంతో పాఠశాలలోని బయాలజీ ల్యాబ్‌ను కళాత్మకంగా, విజ్ఞానదాయకంగా తీర్చిదిద్దారు. కేవలం ప్రయోగ పరికరాలకే పరిమితం చేయకుండా, మానవ అవయవాలు, మొక్కల భాగాలు, నైతిక విలువలు, జనరల్ నాలెడ్జ్‌కు సంబంధించిన చేతిరాత పోస్టర్లు, రంగురంగుల చిత్రాలతో ల్యాబ్‌కు కొత్త రూపునిచ్చారు. విద్యార్థులు మైక్రోస్కోప్‌లతో ప్రయోగాలు చేస్తున్న దృశ్యాలు ఆ వీడియోలో ఆకట్టుకున్నాయి. పరిమిత వనరులున్న గ్రామీణ ప్రాంతాల్లో విద్యను ఎలా ఆసక్తికరంగా మార్చవచ్చో అప్పలరాజు ఆచరణలో చూపిస్తున్నారు.

టీచర్‌ను అభినందిస్తూ లోకేశ్ ట్వీట్

ఈ స్ఫూర్తిదాయకమైన ప్రయత్నాన్ని చూసి ముగ్ధుడైన నారా లోకేశ్, అప్పలరాజు మాస్టారిని అభినందిస్తూ ట్వీట్ చేశారు. "బల్లెడ అప్పలరాజు మాస్టారు, మీ కళాత్మక బోధనా శైలి చూడ ముచ్చటగా ఉంది. ఏపీ మోడల్ స్కూల్ పాతపట్నంలో బోటనీ సబ్జెక్టు బోధిస్తూనే.. సహ ఉపాధ్యాయులు, సిబ్బంది సహకారంతో ల్యాబ్‌ను ఆకర్షణీయంగా, విజ్ఞానవంతంగా తీర్చిదిద్దిన తీరు స్ఫూర్తినిస్తోంది. సైన్స్, మోరల్ వేల్యూస్, జనరల్ నాలెడ్జ్ ప్రతిబింబించేలా ల్యాబ్‌ను ఆర్టిస్టిక్‌గా రూపొందించి, నిర్వహిస్తున్న తీరు అభినందనీయం" అని పేర్కొన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను పెంచడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిన నేపథ్యంలో, అప్పలరాజు వంటి ఉపాధ్యాయుల కృషి పట్టణ, గ్రామీణ ప్రాంతాల మధ్య విద్యా అంతరాలను తగ్గించడానికి దోహదపడుతుందని విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు.శ్రీకాకుళం జిల్లాలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. కాశీబుగ్గలోని వెంకటేశ్వరస్వామి ఆలయంలో ఏకాదశి పర్వదినం సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో 9 మంది భక్తులు దుర్మరణం చెందారు. ఈ దుర్ఘటనలో మరో 16 మందికి తీవ్ర గాయాలయ్యాయి. ఏకాదశి కావడంతో ఆలయానికి ఊహించని రీతిలో భక్తులు పోటెత్తడమే ఈ ప్రమాదానికి కారణంగా తెలుస్తోంది.విషాద వార్త తెలిసిన వెంటనే రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్, ఇతర మంత్రులతో కలిసి హుటాహుటిన కాశీబుగ్గకు చేరుకున్నారు. ప్రమాదం జరిగిన ప్రాంతాన్ని పరిశీలించి, అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం పలాసలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కు వెళ్లి చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించారు. వారికి అందుతున్న వైద్యం గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. బాధితులకు మెరుగైన చికిత్స అందించాలని, అవసరమైతే మెరుగైన ఆసుపత్రికి తరలించాలని ఆదేశించారు. ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని బాధితులకు, వారి కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు మృతుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున రూ.15 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందిస్తున్నట్లు ప్రకటించారు. తీవ్రంగా గాయపడిన వారికి రూ.3 లక్షలు అందజేస్తామన్నారు. తక్షణ ఖర్చుల కోసం మృతుల కుటుంబాలకు రూ.10 వేల చొప్పున అందజేశామని వివరించారు.ఈ ఘటనపై ప్రధాని కార్యాలయానికి కూడా సమాచారం అందించామని, వారు కూడా స్పందించి మృతుల కుటుంబాలకు రూ.2 లక్షలు, క్షతగాత్రులకు రూ.50 వేల చొప్పున సాయం ప్రకటించారని లోకేశ్ తెలిపారు. మృతుల్లో ముగ్గురు తెలుగుదేశం పార్టీ సభ్యులు ఉన్నారని, పార్టీ ప్రమాద బీమా పథకం ద్వారా వారి కుటుంబాలకు ఆదనంగా రూ.5 లక్షల చొప్పున సాయం అందిస్తామని వెల్లడించారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి, భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు.

# 'ఆ రూల్ బ్రేక్ చేస్తే ట్రిపుల్ పెనాల్టీ వేయండి'

జూమ్ సమావేశం నిర్వహించారు.స్పెషల్ చీఫ్ సెక్రెటరీ వికాస్ రాజ్, రవాణాశాఖ కమిషనర్ ఇలాంబర్తి, జేటీసీలు, డీటీసీలు, ఇతర రవాణాశాఖ అధికారులు సమావేశంలో పాల్గొన్నారు. రాష్ట్రంలో వరుస ప్రమాదాలు జరుగుతున్నాయి.. ప్రమాదాలు జరగకుండా రవాణాశాఖ అధికారులు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు. ఇవాళ జరిగిన ప్రమాదంలో రెండు వాహనాలకు ఫిట్నెస్ ఉన్నప్పటికీ ఇరుకు రోడ్డు, డివైడర్ లేకపోవడం వల్ల ప్రమాదం జరిగిందని అన్నారు. వాహనాల స్పీడ్ లాక్ ఎంతవరకు అమలవుతున్నాయో చూడాలి.. దానిని బ్రేక్ చేస్తే ట్రిపుల్ పెనాల్టీ వేయాలని ఆదేశించారు.రవాణాశాఖ అధికారులు ఎన్ఫోర్స్మెంట్ సీరియస్‌గా, యాక్టీవ్‌గా ఉండాలి.. ఘటన జరిగినప్పుడు దాడులే కాదు.. నిరంతరం యాక్షన్ ప్లాన్ ఉండేలా కఠినంగా వ్యవహరించాలి.. రవాణాశాఖ గౌరవాన్ని ప్రజల్లో ప్రభుత్వంలో పెంపొందించేలా ఉద్యోగులు పని చేయాలి. అందరూ ఎఫెక్టివ్‌గా పని చేయాలి. నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. రవాణాశాఖ అధికారులు ప్రత్యేక యాక్షన్ ప్లాన్ ద్వారా ప్రతి జిల్లాలో కఠినంగా వ్యవహరిస్తేనే రోడ్డు ప్రమాదాలను కంట్రోల్ చేయవచ్చు అని అన్నారు.ప్రజలకు వేధింపులు లేకుండా రవాణాశాఖ నిబంధనల ప్రకారం వ్యవహరించాలి.. రవాణా శాఖలో కొత్తగా వచ్చిన ఉద్యోగులకు సీనియర్లు సమన్వయం చేసుకుంటూ పనిచేయాలి. టిప్పర్ లారీలు ఇసుక, డస్ట్ తీసుకెళ్లేటప్పుడు టార్పలిన్ కప్పుకొని తీసుకోవాలి.. డీటీసీ, ఆర్టీవోలు ఇతర రవాణా శాఖ అధికారులు ఒక్కో జిల్లాలో మూడు బృందాలుగా ఏర్పాటు చేసుకొని నిరంతరం పర్యవేక్షణ చేయాలి. గ్రామీణ ప్రాంతాల్లో రైతులు ధ్యానం తరలింపుకు ఉపయోగించే వాహనాలపై వేధింపులకు గురిచేయొద్దు అని సూచించారు.కమర్షియల్ వాహనాలు, ప్రయాణికులను తరలించే వాహనాలు, మైన్స్ మినరల్స్ తరలించే వాహనాల్లో నిబంధనలు పాటించని వాహనాల్లో భారీ పెనాల్టీ తో పాటు కఠినచర్యలు తీసుకోవాలి.

# శ్రీకాళహస్తి కమిషనర్ ని కలసిన జనసేన నాయకులు

**శ్రీకాళహస్తి, నవంబర్ 3, గాయత్రి వార్తలు:**
**రిపోర్టర్ : మునిరత్నం**

శ్రీకాళహస్తిలో మొంథా తుఫాను ప్రభావంతో ఇటీవలి వర్షాలు వల్ల పట్టణంలోని అనేక ప్రాంతాల్లో నీరు నిల్వ ఉండటంతో దోమల పెరుగుదల తీవ్రంగా పెరిగే అవకాశముందని ఆందోళన వ్యక్తం చేసిన జనసేన పార్టీ నాయకులు, ఈ నేపథ్యంలో మునిసిపల్ కమిషనర్‌ను కలిసి తక్షణ సంబంధిత చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు మాట్లాడుతూ పట్టణ ప్రజలు డెంగ్యూ, వైరల్ ఫీవర్ వంటి వ్యాధుల బారిన పడకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, మురుగునీటి పారుదల వ్యవస్థను మెరుగుపరచి ఫాగింగ్, శానిటేషన్, క్లీనింగ్ కార్యక్రమాలను తక్షణమే ప్రారంభించాలన్నారు. అదేవిధంగా పట్టణంలో కుక్కలు, పందుల బెడద పెరిగిపోవడంతో పిల్లలు, వృద్ధులు కుక్కల దాడులకు గురవడం, రహదారులపై పందులు సంచరించడం వల్ల ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలుగుతోందని పేర్కొన్నారు. ఈ సమస్యలను అరికట్టేందుకు కుక్కల పట్టింపు, టీకా కార్యక్రమాలు, పందుల నిర్మూలన చర్యలు వెంటనే చేపట్టాలని



మునిసిపల్ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కుమార్, జయప్రకాష్, మాధవ మహేష్, దినేష్, సురేష్, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# ఈశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో అన్నదానం బొజ్జల బృందమ్మ పాల్గొని భక్తులకు అన్నప్రసాదం పంపిణీ

**శ్రీకాళహస్తి, నవంబర్ 3, గాయత్రి వార్తలు :**
**రిపోర్టర్ : రంజిత్**

కార్తీక మాసం రెండవ సోమవారం సందర్భంగా శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి అనుబంధ ఆలయమైన శ్రీశ్రీశ్రీ అర్ధనారీశ్వర స్వామి దేవాలయంలో భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా తిరుపతి జిల్లా రైస్ మిల్లర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



ఘనంగా జరిగింది. వందలాది భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. కార్యక్రమంలో శ్రీకాళహస్తి నియోజకవర్గ ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి గారి తల్లి బొజ్జల బృందమ్మ పాల్గొని భక్తులకు అన్నప్రసాదం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ు "కార్తీక మాసం భక్తులకు పవిత్రమైనది. అర్ధనారీశ్వరుని కటాక్షంతో ప్రతి కుటుంబం సుఖశాంతులతో ఉండాలని కోరుకుంటున్నాను" అని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు, సేవా కార్యకర్తలు పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణమంతా భక్తి వాతావరణంతో మారుమ్రోగింది

# రామానుజుల నాయుడు ను సన్మానించిన తొట్టంబేడు మండల మాజీ అధ్యక్షులు గాలి మురళి నాయుడు.





**తొట్టంబేడు, గాయత్రి వార్తలు:**
**రిపోర్టర్ : మునిరత్నం**

కే.వి.బి పురం మండల పార్టీ అధ్యక్షులు మరియు తొట్టంబేడు మండల మాజీ మార్కెటింగ్ కమిటీ అధ్యక్షులు అయిన రామాంజుల నాయుడు స్వగ్రామమైన కేవీబి పురం నందు నూతన గృహప్రవేశానికి హాజరై శాలువాతో తొట్టంబేడు మండల మాజీ అధ్యక్షులు గాలి మురళి నాయుడు సన్మానించారు. ఈ సందర్భంగా కర్లపూడి ఆయకట్టు అధ్యక్షులు చీళ్ల వెంకట మునిరెడ్డి, మురళి నాయుడు మాట్లాడుతూ గ్రామంలో నూతన గృహప్రవేశం చేసి పేద ప్రజలకు సేవ చేసే భాగ్యాన్ని కల్పించడం పూర్వజన్మ సుకృతం అని, ప్రజలకు అందుబాటులో ఉండటం శుభపరిణామమని, శ్రీకాళహస్తీశ్వర స్వామి సమేత జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారి ఆశీస్సులు మెండుగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాజీ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్ నాయుడు, రైతు విభాగం అధ్యక్షులు గోపీనాథ్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ శ్రీహరి యాదవ్, మాజీ సర్పంచ్ అవసరం సురేష్ తదితరులు పాల్గొన్న వారిలో ఉన్నారు

# అమరావతిలో జరిగే రాష్ట్ర రాజ్యాంగ దినోత్సవ వేడుకల్లో శ్రీకాళహస్తిని ప్రాతినిధ్యం వహించనున్న విద్యార్థిని మహిజ

**శ్రీకాళహస్తి, నవంబర్ 3, గాయత్రి వార్తలు:**
**రిపోర్టర్ : రంజిత్**

భారత రాజ్యాంగ దినోత్సవం (నవంబర్ 26) పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన భారత రాజ్యాంగంపై అవగాహన పోటీలు శ్రీకాళహస్తి అసెంబ్లీ నియోజకవర్గ స్థాయిలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ పోటీల్లో తొట్టంబేడు మండలంలోని బోనుపల్లి హైస్కూల్ విద్యార్థిని ఎస్. మహిజ ప్రతిభ కనబర్చి ప్రథమ స్థానం సాధించింది. ఈ విజయంతో మహిజ 2025 నవంబర్ 26వ తేదీన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతి అసెంబ్లీలో జరిగే రాష్ట్రస్థాయి రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమంలో పాల్గొననుంది. కార్యక్రమంలో డివైఇవో మహేశ్వరరావు, ఎంఈఓ బాలయ్య,



ప్రముఖ సామాజిక శాస్త్ర ఉపాధ్యాయులు చిరంజీవులు, మరియు విద్యా శాఖ అధికారులు పాల్గొన్నారు. బోనుపల్లి హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు భారతి మేడమ్ మరియు గైడ్ టీచర్ ఆదూరు శంకరరెడ్డి విద్యార్థిని మహిజను అభినందించారు. విద్యార్థిని మహిజ తన విజయానికి గురువుల ప్రోత్సాహం, తల్లిదండ్రుల మద్దతు కారణమని తెలిపింది.

# శ్రీకాళహస్తి ఆలయానికి విచ్చేసిన నటుడు నారా రోహిత్ దంపతులు టీడీపీ నేతల ఘనస్వాగతం

**శ్రీకాళహస్తి, నవంబర్ 3, గాయత్రి వార్తలు:**
**రిపోర్టర్ : రంజిత్**



శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవార్ల దర్శనార్థం సినీ నటుడు నారా రోహిత్ దంపతులు శ్రీకాళహస్తి ఆలయానికి విచ్చేశారు. ఆలయ అధికారులు ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. తరువాత నారా రోహిత్ దంపతులను తెలుగుదేశం పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాసారం రమేష్, బాలాజీ రెడ్డి, బుజ్జి, మునిరాజా యాదవ్, ఖాదర్, శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నారా రోహిత్ దంపతులకు స్వాగతం పలికిన ఆలయ చైర్మన్ కొట్టేసాయి

**శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు:**
**రిపోర్టర్ : మునిరత్నం**



దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన శ్రీకాళహస్తి వాయులింగేశ్వరుని పుణ్యక్షేత్రానికి సినీ నటుడు, నారా చంద్రబాబు నాయుడు అన్న కొడుకు, మరియు సినీనటుడు అయిన నారా రోహిత్ సతీ సమేతంగా ఆలయానికి దర్శనార్థం విచ్చేయడం జరిగినది. ఆ నూతన వధూవరులకు శ్రీకాళహస్తీశ్వర ఆలయ చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్ మరియు రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ ఆలయ అతిథి గృహం వద్ద, ఆత్మీయ స్వాగతం పలకడం జరిగినది. శ్రీకాళహస్తీశ్వర స్వామి-అమ్మవార్ల ప్రత్యేక దర్శనం ఏర్పాటు చేసి, ఆలయం నందు శాస్త్రోక్తంగా వారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగినది. వేదఆశీర్వచనం అనంతరం ధర్మకర్తల మండలి అధ్యక్షులు కొట్టె సాయి మరియు ఆలయ అధికారులు వారికి స్వామిబిఅమ్మవార్ల చిత్రపటాలు మరియు తీర్థప్రసాదాలు అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో బాపిరెడ్డి, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్, పాలక మండల సభ్యులు గోపీనాథ్ మరియు టిడిపి నాయకులు కాసరం రమేష్, మరియు ఆలయ అధికారులు పాల్గొన్నారు.

# శ్రీ కాళహస్తి ఆలయంలో మరో పాలకమండలి సభ్యుడి ప్రమాణ స్వీకారం



**శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు:**
**రిపోర్టర్ : మునిరత్నం**

శ్రీకాళహస్తి దేవస్థానం పాలక మండలి సభ్యులుగా పుట్టపర్తికి చెందిన లక్ష్మీనారాయణ నవంబర్ మూడవ తేదీన అధికారికంగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమం ఆలయంలోని శ్రీ దక్షిణామూర్తి స్వామి వారి సన్నిధానం వద్ద ఘనంగా జరిగింది. ఆలయ కార్యనిర్వహణ అధికారి బాపి రెడ్డి నూతన సభ్యునికి ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా దేవస్థానం పాలకమండలి చైర్మన్ శ్రీ కొట్టే సాయి ప్రసాద్, రాష్ట్ర బీజేపీ ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ తో పాటు, ప్రముఖ సినీ నటుడు నారా రోహిత్ దంపతులు ముఖ్య అతిథులుగా పాల్గొనగా, పాలకమండలి సభ్యులు గోపినాధ్, గుర్రప్ప శెట్టి మరియు ఆలయ అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కొత్తగా నియమితుడైన పాలకమండలి సభ్యుడు లక్ష్మీనారాయణ ఆలయ అభివృద్ధి, భక్తుల సౌకర్యాల కోసం కృషి చేస్తానని తెలియజేసారు.

# శ్రీకాళహస్తీశ్వర దేవస్థాన పాలకమండలి సభ్యుడైన లక్ష్మీనారాయణ, నటుడు నారా రోహిత్ దంపతులను పట్టణ టిడిపి అధ్యక్షుడు విజయ్ కుమార్ సత్కారం

**శ్రీకాళహస్తి, నవంబర్ 3, గాయత్రి వార్తలు:**
**రిపోర్టర్ : రంజిత్**





శ్రీకాళహస్తీశ్వర దేవస్థాన పాలకమండలి నూతన సభ్యుడిగా పుట్టపర్తికి చెందిన లక్ష్మీనారాయణ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా పట్టణ తెలుగు దేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు జి. విజయ్ కుమార్ ఆయనకు శుభాకాంక్షలు తెలియజేసి కలంకారి వస్త్రముతో ఘనంగా సత్కరించారు. అలాగే ఇటీవల వివాహం అయిన సినీ నటుడు నారా రోహిత్ దంపతులను కలుసుకుని శుభాకాంక్షలు తెలియజేసి సత్కరించారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ "శ్రీకాళహస్తీశ్వర స్వామి కృపతో దేవస్థాన సేవలు భక్తి భావంతో కొనసాగాలని, నూతన వధూవరులు సుఖశాంతులతో జీవించాలని కోరుకుంటున్నాం" అని తెలిపారు కార్యక్రమంలో టీడీపీ నాయకులు, పార్టీ కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు సంక్షేమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి

- దివ్యాంగులకు ఉచిత త్రీవీలర్ మోటార్ సైకిళ్లు
- అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలి
- మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి



**గాయత్రి వార్తలు:** దివ్యాంగుల సంక్షేమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని, రాష్ట్రంలోని దివ్యాంగులకు ఉచితంగా రెట్రోపిట్టెడ్ త్రీవీలర్ మోటార్ సైకిళ్లు అందజేయనున్నట్టు మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి తెలిపారు. సోమవారం నాడు విడుదల చేసిన ఓ పత్రిక ప్రకటనలో మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ.....రాష్ట్రంలోని దివ్యాంగులకు ఉచితంగా 1750 రెట్రోపిట్టెడ్ త్రీవీలర్ మోటార్ సైకిళ్లు కూటమి ప్రభుత్వం అందజేయనుంది, అర్హులైన వారు 25.11.2025 లోపు ఆన్ లైన్ లో ధరఖాస్తుచేసుకోవాలన్నారు. రెగ్యులర్ గ్రాడ్యుయేషన్, ఆపై ఉన్నత చదువులు చదువుతున్న విద్యార్థులు మరియు కనీసం 10 వతరగతి పాసై స్వయం ఉపాధితో జీవించే వారు, 18 నుంచి 45 ఏళ్ల లోపు వయసు ఉండి, 70 శాతం అంగవైకల్యం గలవారు, డ్రైవింగ్ లైసెన్స్ ఉన్న వారు అర్హులని మంత్రి తెలిపారు. మరిన్ని వివరాలకు www.apdascac.ap.gov.in వెబ్ సైట్ ని సంప్రదించాలన్నారు. ఈ అవకాశాన్ని అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి కోరారు.

## పిట్ట కొంచెం..! కూత ఘనం.!!



**గాయత్రి వార్తలు:** ఈ పాప పేరు కిముడు మానస.అల్లూరి జిల్లా ముంచంగిపుట్టు మండలం రాములు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో ఒకటో తరగతి చదువుతోంది.అనగ నవగ రాగ మతిశయించునుండు ,తినగ తినగ వేము తియ్యనుండు పద్యాన్ని తట్టిందే తడవుగా అవలీలగా పాడేసింది. చరణం పొల్లు పోకుండా దారాళంగా వల్లిస్తూ శభాష్ అనిపించింది.పాఠశాల కు ఈమధ్యే కొత్తగా వచ్చిన స్థానిక ప్రధానోపాధ్యాయులు గౌ.పల్లుల లింగన్న గారు పిల్లలు చే వేమన ,సుమతీ పద్యాలను రోజూ సాధన చేయిస్తున్నారు.చిన్నారుల్లో గ్రహణం శక్తి ఎక్కువగా ఉంటుందనడానికి ఈ చిట్టి తల్లి గానమే ఉదాహరణగా చెప్పుకోవచ్చు.అతి తక్కువ కాలంలోనే అభ్యసన సామర్థ్యాలు పిల్లల నుంచి వెలికి రావడం తనకెంతో సంతోషాన్నిస్తోందని ఆ చిన్నారిని చూసి మురిసిపోవడం ఆ మాష్టారు వంతైంది.

## ఎమ్మెల్యే విజయ్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిసిన తెలుగు మహిళ



**గాయత్రి వార్తలు:** ఒంగోలులో మంగమూరు రోడ్డులో సంతనూతలపాడు ఎమ్మెల్యే కార్యాలయంలో శాసనసభ్యులు బి. ఎన్.విజయ్ కుమార్ ని నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురా లు గంగుల శివ పార్వతి, కాట్రగడ్డ రమణయ్య , ఎంపీటీసీ దుర్గభవాని , ఏఎంసీ డైరెక్టర్ శ్రీలత , మిరియాల రవణమ్మ , ఝాన్సీ , చావబత్తిన వెంకటేశ్వర్లు తెలుగు మహిళలు మర్యాదపూర్వకంగా కలిసి పార్టీ అభివృద్ధిపై చర్చించారు.

## ప్రైవేట్ ట్రావెల్ బస్సులు తనిఖీ చేసిన అధికారులు




**గాయత్రి వార్తలు:** మోటార్ వాహనముల తనిఖీ అధికారి పి రవికుమార్ సోమవారం రాత్రి పామూరులో ప్రైవేట్ ట్రా వెల్స్ బస్సులను ఆకస్మిక తనిఖీలు చేశారు.నిబంధనలకు వ్యతిరేకంగా తిరుగుతున్న పాండిచ్చేరి రిజిస్ట్రేషన్ ఉన్న బస్సులో అత్యవసర ద్వారం, ముందు బర్త్ ఉండటం తో దాన్ని సీజ్ చేసి పామూరు పోలీస్ స్టేషన్ కు తరలించారు. అదేవిధంగా పామూరు నుంచి తీరుగుతున్న అన్ని ట్రావెల్స్ బస్సులను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఎంవీఐ రవికుమార్ మాట్లాడుతూ ప్రతి బస్సులో అత్యవసర ద్వారం వద్ద ఎలాంటి సీట్లు ఉండరాదని, అగ్ని మాపకసిలెండర్ల పనితీరును పరిశీలించారు.ప్రభుత్వ నిబంధనలు అతిక్రమించి వాహన పత్రాలు సక్రమంగా లేకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ఇంటి పన్నులు అక్రమాలపై సమగ్ర ధర్యాప్తు జరిపించాలి



**గాయత్రి వార్తలు:** దేవరాపల్లి పంచాయితీలో ఇంటి పన్నులు వసూళ్లులో జరిగిన అవినీతి అక్రమాలపై సమగ్ర మైన దర్యాప్తు జరిపించి అవినీతికి పాల్పుడిన వారిపై.వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తు సోమవారం సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు డి వెంకన్న ఎంపిడివో కార్యాలయంలో జరిగిన పిజిఆర్ఎస్ లో పిర్యాదు చేసిన అనంతరం విలేకరులతో మాట్లాడారు.మునగ పాక నుంచి దేవరాపల్లికి బదిలీ పై వచ్చిన బిల్ కలెక్టర్ దేవరాపల్లి గ్రామ ప్రజల కష్టాన్ని అదికార పార్టీ నాయకులు అండ దండలతో ఇంటి పన్నులు రూపంలో వసూళ్ళు చేసుకుని ప్రభుత్వానికి చెల్లించ కుండా స్వాహాచేసారని మండి పడ్డారు ఇందులో ఇతర సిబ్బంది హస్తం ఉన్నట్లుగా స్పష్టంగా అర్ద మౌతుందని తెలిపారు ఈ విషయమై పత్రికల్లో భహటాంగా వార్తలు వచ్చిన అదికార పార్టీ నాయకులు అండ దండలు ఉండడంతో ఈ బాగోతం పై ఎటువంటి విచారణ జరప లేదని తెలిపారు బిల్ కలెక్టర్ రికార్డులు,బీరువా తాళాలను సైతం నేటి వరకు అప్పగించ లేదని అన్నారు వాటిని స్వాధీనం చేసుకు నేందుకు స్థానిక పంచాయతీ ఈవో చేసిన ప్రయత్నాలు ఫలించ లేదన్నారు గత ఎడాది ఇంటి పన్ను సొమ్ము రూ.6 లక్షలే జమ చేసారని దేవరాపల్లి పంచాయతీలో గత ఆర్థిక సంవత్సరం రూ.13 లక్షల మేర ఇంటి పన్ను వసూళ్ళు కావాల్సి ఉండగా గతేడాది అక్టోబర్ నుంచి ఈ ఏడాది మే 25 వ తేదీ వరకు రూ.6 లక్షలు మేర మాత్రమే బ్యాంక్ లో జమ అయ్యాయి మిగిలిన సొమ్ములో ఎంత మేర వసూలు అయ్యిందో సమగ్రమైన దర్యాప్తు జరిపితే తప్ప పూర్తి స్థాయిలో స్పష్టత రాదన్నారు పంచాయతీలో ఇప్పటికే ఇరిగేషన్ భూములకు గ్రామ కంతాలకు ఇంటి నిర్మాణం అనుమతులు పేరిట పెద్ద ఎత్తున కొందరు అన ధికారికంగా వసూళ్లకు పాల్పుడుతున్నారని తెలిపారు గతంలో కూడా బాత్ రూములు కుంభకోణంలో పంచాయతీ ఇ ఓ సస్పెండ్ అయ్యారని ఇలా ఎంతో మంది అదికార పార్టీ నాయకులు చేతుల్లో అదికారులు బలై పోతున్నారనని ఆవేదన వ్యక్తంచేశారు ఈలాంటి పరిస్థితి ల్లో తాజాగా వెలుగులోకి వచ్చిన ఇంటి పన్నులు వసూళ్లు అవినీతి ఆరోపణలతో పంచాయతీలో సర్వత్రా చర్చనీయాంశంగా మారిందనని దీన్ని అన్ని కోణాల్లో సమగ్రంగా దర్యాప్తు చేపడితే అవినీతి అక్రమాలు బైట పడతాయని తెలిపారు విటితో పాటు 2024- 2025 ఆర్ధిక సంఘం నిదుల్లో కూడా అవినీతి బట్ట బైలు అవుతుందని అన్నారు దీంతో ఇంటి పన్నులు వసూళు లో జరిగిన.అవినీతి అక్రమాళ్ళు పై అన్ని కోణాల్లో సమగ్ర మైన దర్యాప్తు జరిపి నిగ్గు తేల్చి దోషులను కఠినంగా శిక్షించాలని పిర్యాదు లో వెంకన్న డిమాండ్ చేశారు.

## నగదు విత్ డ్రా మోసాలపై అవగాహన








**గాయత్రి వార్తలు:** ఆధార్ కార్డుతో నగదు విత్ డ్రా చేసే సందర్భాల్లో జరుగుతున్న మోసాలపై పోలీసులు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. సోమవారం సాయంత్రం ఐదు గంటలకు ప్రకాశం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కనిగిరి డి.ఎస్.పి పి సాయి ఈశ్వర్ యశ్వంత్ , కనిగిరి సీఐ షేక్ ఖాజావలి , పామూరు సిఐ ఎం శ్రీనివాసరావు , కనిగిరి ఎస్ ఐ టి శ్రీరాం , వెలిగండ్ల ఎస్సై కృష్ణ పావని , హెచ్ ఎం పాడు ఎస్సై మాధవరావు , పామూరు ఎస్సై కిషోర్ ఆధ్వర్యంలో సబ్ డివిజన్లో కామన్ సర్వీస్ సెంటర్ ఆపరేటర్లు, ఆధార్ కార్డుతో డబ్బు విత్ డ్రా చేసే సెంటర్ల ఆపరేటర్లు, ప్రైవేటు , ప్రభుత్వ బ్యాంకుల ఆధీనంలో పనిచేసే లోన్ రికవరీ ఏజెంట్లతో కనిగిరి పోలీస్ స్టేషన్ ఆవరణలో సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా ప్రస్తుతం ఆధార్ కార్డుతో మరియు ఇతర గుర్తింపు కార్డులతో డబ్బులు విత్ డ్రా చేసే సందర్భాల్లోజరుగుతున్న మోసాలు, లోన్ రికవరీ ఏజెంట్లు నిర్వహించు విధుల గురించి అవగాహన కల్పించి అందరూ చట్ట ప్రకారం విధులు నిర్వహించవలెనని అట్లా కానీ ఎడల పోలీసులు తీసుకుని చట్టపరమైన చర్యలకు పూర్తి బాధ్యులు కాగలరని అవగాహన కల్పించారు.

## చోడవరంలో ఈనెల 5న మెగా జాబ్ మేళా

- గోడ పత్రికను ఆవిష్కరించిన కలెక్టర్

**గాయత్రి వార్తలు:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉద్యోగ కల్పనలో భాగంగా నవంబర్ 5 న బుధవారం ఉదయం 9 గంటలకు చోడవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు సుమారు 17 కంపెనీలతో మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ఈ మేరకు కలెక్టర్ విజయ క్రిష్ణన్, జాయింట్ కలెక్టర్ ఎం జాహ్నవి సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మెగా జాబ్ మేళా గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూఈ మెగా జాబ్ మేళాకు సుమారుగా 17 బహుళ జాతీయ కంపెనీలు 1500 ఖాళిలతో హాజరావుతున్నారని ఈ ఇంటర్వ్యూలకు పదవ తరగతి, ఐ టి ఐ, డిప్లొమా, డిగ్రీ మరియు పి జి వరకు చదువుకొని 18 నుండి 35 సంవత్సరముల వయస్సు గల యువతీ, యువకులు ఈ జాబ్ మేళాలో పాల్గొనవచ్చని కలెక్టర్ తెలిపారు. ఆసక్తి కలిగిని నిరుద్యోగ యువతీ, యువకులు తమ వివరములను %ఖుఱఅజూబఅఖుఎ.ఖజూ.స్త్రశీజ.ఱఅ% వెబ్ సైట్ నందు తప్పనిసరిగా నమోదు చేసుకొని, రిఫరెన్స్ నెంబర్ తో పాటుగా ఎక్కువ రెస్యూమేలు, ఆదార్ కార్డు, విద్యార్హత సర్టిఫికేట్లు జెరాక్స్ లతో ఉదయం 9 గంటలకు జాబు మేళా జరుగు ప్రదేశానికి హాజరు కాగలరు. మరిన్ని వివరములకు 9494791935/ 7981102224 ఫోన్ నంబర్లను సంప్రదించగలరని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి డాక్టర్ ఎన్. గోవిందరావు ఇంచార్జి డి అర్వో ఎస్ సుబ్బాలక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు.

................

## టిడిపి తీర్థం పుచ్చుకున్న వైసిపి కౌన్సిలర్





**గాయత్రి వార్తలు:** పార్టీలో కొనసాగలేక పార్టీని వీడి టిడిపి తీర్థం పుచ్చుకున్నారు వైసిపి కౌన్సిలర్.కనిగిరి మునిసిపాలిటిలో వైసిపిని వీడిన కౌన్సిలర్ 6వ వార్డు కౌన్సిలర్ పోతిరెడ్డి రాజారెడ్డి తో పాటు 15 కుటుంబాలు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. ఎమ్మెల్యే డా : ముక్కు ఉగ్రనరసింహారెడ్డి వారికి స్వాగతం పలికి పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నేతలు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోతిరెడ్డి మాట్లాడుతూ కష్టపడి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్న గుర్తింపు లేదని పార్టీలో అనేక రకాలుగా ఇబ్బందులు తలెత్తుతున్నాయని ప్రజా వ్యతిరేక విధానాలను అమలుపరుస్తున్నారని అందుకే పార్టీని వీడి ప్రజా సంక్షేమం కోసం కృషి చేస్తున్న పార్టీలోకి చేరుతున్నట్లు తెలిపారు. టిడిపి పార్టీ అభివృద్ధితోపాటు సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు అందే విధంగా తన వంతు కృషి చేస్తానని ఆయన ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

## వృత్యంతర శిక్షణ విద్యార్థులకు మెరుగైన ఉపాధి అవకాశాలు




**గాయత్రి వార్తలు:** విద్యార్థులకు చిన్న తరగతులనుండి వృత్యంతర శిక్షణను ఇవ్వడం ద్వారా వారికి జీవితంలో మెరుగైన ఉపాధి అవకాశాలు లభిస్తాయని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కలవ విజయలక్ష్మి పేర్కొన్నారు. సోమవారం కనిగిరి బాలికోన్నత పాఠశాల నందు తొమ్మిది పదవ తరగతి చదువు తున్న బాలికలకు వృత్యంతర శిక్షణలో భాగంగా వ్యాపార రంగానికి, శరీర సౌందర్యానికి సంబందించిన నైపుణ్య శిక్షణా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు వివిద రకాలైన చార్టులు,పరికరాలు, నమూనా ఉపకరణాలను తయారు చేసి ప్రదర్శించారు. అతి తక్కువ సమయంలో విద్యార్థినిలు తయారు చేసిన అంశాలు, వాటి పట్ల విద్యార్థినులకు ఉన్న అవగాహను చూసి పాఠశాల ప్రధానోపాద్యురాలు అభినందించారు. ఈ పాఠశాల నందు గత సంవత్సరం పియంశ్రీ విభాగంలో ఐటి, బ్యూటీషియన్, రిటైల్ విభాగాల్లో వృత్యంతర శిక్షణా కార్యక్రమాలను ప్రారంభించారు. తొమ్మిది, పది తరగతుల విద్యార్థినులు పాఠ్యాంశాలతో పాటు ఈ శిక్షణను అదనంగా నేర్చుకుంటారు. పదవ తరగతిలో పబ్లిక్ పరిక్షలతో పాటు వీటికి కూడా పరిక్షలకు నిర్వహించి సర్టిఫికేట్లను మంజూరు చేస్తారు. ఈ కార్యక్రమంలో వకేషనల్ శిక్షకులు ఆదినారాయణమ్మ, ఝాన్సిలతో పాటు పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.